# భర్తగానుండుటకు

# (5:25-32)

తమ భర్తలకు లోబడియుండుడని భార్యలకు ఉపదేశించిన తరువాత (5:22), భార్యలను ప్రేమించి వారి అవసరతలను తీర్చవలసిందిగా పౌలు భర్తలను హెచ్చరించాడు. వాస్తవానికి, భార్యకు కావలసిందేమి? ఈ జవాబును ఆలోచించు:

> పురుషులతో తమ సంబంధమందు ఎక్కువమంది స్త్రీలు కోరేదేమి? పని చేసే చోట సమానమైన అవకాశమా? గృహములో గౌరవమా? పాశ్చాత్య ప్రపంచంలో ఇరవైయవ శతాబ్దపు అంతమందు దీనికి భిన్నంగా స్త్రీలు కోరుకునేది ఏదీ ఉండదు. ... అయినా అనేకమంది స్త్రీలకు, హక్కులకొరకు స్థిరంగా గోతులు ఎక్కువగా త్రవ్వి, వాటిని తీర్చుకునే పని స్థలాల్లోను, గృహాల్లోను మోసం జరుగుతునే ఉంది. వృత్తులు వారిని తృప్తిపరచలేకపోతున్నాయి. వివాహము, కుటుంబ జీవితము అంత బాగా లేకుండాపోతుంది. అనుదిన జీవితంలో పురుషులతో వారి బాంధవ్యాలు ఎలా ఉన్నా, ప్రాముఖ్యమైనదేదో, ప్రాథమికమైనదేదో వారి జీవితాలలో కోల్పోయినట్టు అనేకమంది స్త్రీలు చవి చూస్తున్నారు.
>
> అడిగినట్టయితే, కొద్దిమంది స్త్రీలు – నిజానికి, కొద్దిమంది పురుషులు మాత్రమే సమస్య మీద వారి వ్రేలుపెట్టగలరు. 90ల్లో మనం ఎంతో భయంకరంగా విడుదలపొందాం. మన ఆలోచనల్లో మత సంబంధం కానివారం అయ్యాం. ... ఎక్కువ మంది స్త్రీలు కోరుకునేది కొద్దిమంది స్త్రీలు మాత్రమే కనుగొనేది ఆత్మ సంబంధమైన పురుష నాయకత్వమని ఎవరు ఎరుగుతారు?[1]

"ఆత్మ సంబంధమైన పురుష నాయకత్వం" అనే ప్రత్యేకమైన మాటలు ఎఫెసీ. 5:25-33లో లేవు. అయితే పౌలు ఈ లేఖన భాగంలో తెలిపేది అదే. తన భర్త యొక్క నాయకత్వానికి తన్ను తాను లోబరచుకొనడంవలన స్త్రీ తన విధేయతను ప్రభువునకు చూపుతుంది. తన నాయకత్వాన్ని తగినరీతిని అతడు ఉపయోగించుకొన్నప్పుడు, భర్త తన విధేయతను ప్రభువునకు కనుపరచుతాడు.

"భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి" (5:25ఎ) అనే ఆజ్ఞను అతడు తీవ్రంగా తీసుకున్నప్పుడు, భర్త సరిగా నడిపించగలడు. ఈ అవసరమైన షరత్తు పురుష ఆత్మ సంబంధమైన నాయకత్వాన్ని సూచిస్తుంది. అది ప్రేమతో కూడిన పరిచర్య, భద్రమైన జాగ్రత్తతో కూడినదై ఉంటుంది. "యజమానిగా" ఉండడం కంటెను అది ఎక్కువగా అవసరమైయుంటుంది.

పౌలు భర్తలకు యిచ్చిన ఉపదేశాన్ని చదివి చూడు:

> పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును

ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధ మైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను. అటువలెనే పురుషులు కూడ తమ సొంతశరీరములనువలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు. తన శరీరమును ద్వేషించినవాడెవడును లేడు గాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును. మనము క్రీస్తు శరీరమునకు అవయవములై యున్నాము గనుక ఆలాగే క్రీస్తుకూడ సంఘమును పోషించి సంరక్షించుచున్నాడు. ఈ హేతువుచేత పురుషుడు తన తండ్రిని తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారిద్దరును ఏకశరీరమగుదురు. ఈ మర్మము గొప్పది; అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను. మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను (5:25–33; TM).

పౌలు మాటలు ఈ ప్రాథమిక సత్యాన్ని బోధిస్తున్నాయి: తన భార్యను భద్రంగా లక్ష్యపెట్టడానికి తన నాయకత్వాన్ని వినియోగించుకొన్నప్పుడు, క్రీస్తును తీవ్రంగా అంగీకరించినట్టు భర్త కనుపరుస్తాడు.

## మృదువైన శ్రద్ధను చూపుట

భర్తగా ఉండడమంటే ఏంటి? ప్రేమతో కూడిన నాయకుడై ఉండడమని దాని అర్థం. (భర్తలారా) "పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి" అని 25వ వచనం అంటుంది. అది చాలా చిన్నగా ఉన్నట్టు వినిపిస్తుంది, కదా? విషయాన్ని చిక్కులో పడవేసేది ఏమంటే – నేడు "ప్రేమ" అనే పదాన్ని మనం దుర్వినియోగం చేయడమే. "ప్రేమ" తరచుగా త్రాళ్లతో బంధింపబడినదైయుంటుంది: ఆమె యౌవనంగాను అందంగాను ఉన్నంతవరకు, ప్రేమ అంటే ఆమెను బాగా చూచుకొనడమైయుంటుంది: మరి కొందరికి, ఆమె నీకు మంచిగా ఉన్నంతవరకు నీవు ఆమెతో మంచిగా ఉండడం, బిడ్డలకొరకు తనతో సజావుగా కాలం గడపడం, ఇల్లును చూచుకొంటూ, పిల్లలను పెంచడాన్ని బట్టి ఆమె అవసరతలు తీర్చడమైయుంటుంది.

ప్రేమ అనేదానికి మనకు యిష్టమైన నిర్వచనం యివ్వడానికి పౌలు మనకు అవకాశం యివ్వలేదు. తన మనస్సులో ఏముందో దాన్ని మనం గ్రహించేలా సహాయపడడానికి పౌలు రెండు సాదృశ్యాలనిచ్చాడు:

తన మొదటి పోలికలో పౌలు ఈ విషయాన్ని తేటగా చెప్పుతున్నాడు: "క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, ... దానికొరకు తన్ను తాను అప్పగించుకొనినట్టు, పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి" (5:25). భార్య భర్తల బాంధవ్యానికి నమూనా క్రీస్తు – ఆయన సంఘమునందు ఉంది. అది శక్తివంతమైన పోలికయై ఉంది! ఎఫెసీ పత్రిక అంతటిలో క్రీస్తుకు ఆయన సంఘానికి ఉన్న ప్రాముఖ్యమైన ఐక్యతను పౌలు నొక్కి చెప్పుతున్నాడు. సంఘానికి క్రీస్తు హెచ్చింపబడిన శిరస్సైయుంటాడు (1:22; 4:15), క్రీస్తు సంఘాన్ని ప్రేమించి, దానికొరకు తనను తాను అప్పగించుకున్నాడు

(3:19; 5:2). తన సొంత మరణంతో సంఘానికి క్రీస్తు రక్షణను సంపాదించాడు (1:7, 13; 2:5, 6; 2:14–18). సంఘం యొక్క అవసరతలకొరకును దాని అభివృద్ధికిని ఆయన లక్ష్యపెడుతూ ఉంటాడు (4:11–16), తన సంఘమైయున్నవారి హృదయాల్లో ఆయన నివసిస్తూ ఉంటాడు (3:17). తన సంఘ క్షేమంకొరకు ఆయన ఏర్పాట్లు చేస్తాడు (4:15, 16).

పౌలు వీటన్నిటిని గూర్చి ముందుగానే చెప్పాడు. ఇప్పుడు, అధ్యాయం 5లోనైతే, తన భార్యపట్ల భర్తకు ఎలాటి ప్రేమ ఉండాలో చూపడానికిగాను క్రీస్తుకు సంఘంతోగల నమ్మశక్యంగాని సంబంధాన్ని పౌలు ఎత్తిపట్టాడు. నా భార్యతో నాకుగల సంబంధం, నీ భార్యతో నీకుగల సంబంధం ఎంత తీక్షణమైనదో సూచించడానికిగాను పౌలు ఈలాటి పోలికను ఉపయోగించాడు.

క్రీస్తు యొక్క ప్రేమ సమర్పణ సంఘము పట్ల ఎట్టిదో దాని అంతస్థులను అధ్యాయం 5లో పౌలు బయలుపరచుతున్నాడు. క్రీస్తు యొక్క ఉన్నతమైన ప్రేమను మన మనస్సులలో ఒక మనో భావాన్ని కలిగిస్తుంది.

మొదటిది, క్రీస్తు సంఘమును ప్రేమించాడు. గత నిత్యత్వానికి యిది మనలను తోడుకొనిపోతుంది. సృష్టికి పూర్వము, క్రీస్తు తన సంఘాన్ని ప్రేమించాడు. దేవుని మనస్సులో సంఘము కేవలం ఒక ఆలోచనగా ఉన్నప్పుడు సయితం, క్రీస్తు దానిని ప్రేమించాడు.

రెండవది, క్రీస్తు దానికొరకు తనను తాను అప్పగించుకొన్నాడు. ఆయన తన పరలోకాన్ని విడిచి భూలోకానికి అరుదెంచి, మనరూపు దాల్చాడు, సంఘాన్ని బ్రతికించుకొనడానికి గాను ఆయన మరణించాడు. ఆయన దేనిని దాచుకోలేదు. తన సమస్తాన్ని యిచ్చివేశాడు.

మూడవది, వాక్యమను ఉదకస్నానముచేత దాన్ని పవిత్రపరచుకొనడానికి దానికై తన్ను తాను అప్పగించుకున్నాడు. పౌలు దీనిని తన సొంత అనుభవంలోనుండే ఎరుగు. పాపిగా ఉండి ప్రభువు సంఘానికి అతడు చెందకున్నప్పుడే, అతడు రక్షింపబడి సంఘంలో చేర్చబడడానికి ఏమి చేయాలో అది అతనికి చెప్పబడింది. అతడు అప్పుడు ఈ మాటలు విన్నాడు: “గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థన చేసి బాప్తిస్మముపొంది నీ పాపములను కడిగివేసికొనుము” (22:16). మతశాఖలకు, క్రీస్తు ప్రభువు సంఘము భిన్నమైనది. ఈ విశ్వాస విషయంలో దేవుని వాక్యమందలి ఒక వ్యక్తి బాప్తిస్మం పొందే నీళ్ల వద్దకు రాగా, ఆ వ్యక్తి ఆత్మ సంబంధంగా శుద్ధీకరింపబడింది, భౌతికమైన నీటివలన కాదు, గాని క్రీస్తు యొక్క శక్తివలననే. క్రీస్తు తన సంఘాన్ని శుద్ధీకరించుకుంటాడు.

నాల్గవది, తన ప్రయాసవలన క్రీస్తు తన సంఘాన్ని పరిశుద్ధమైనదిగా చేసికొనడానికి తన ప్రేమను కనుపరుస్తాడు. క్రీస్తు చేయ ప్రయత్నించే దానినంతటిని ఈ క్రియా వాచకం సంగ్రహం చేస్తుంది. దాని ప్రవర్తనలోను, శీలంలోను ఆయన తన సంఘాన్ని పరిశుద్ధమైనదానిగా చేయకోరుతున్నాడు. తాను చెప్పేది చేసేది ప్రతిదీ దానిలోనుండి శ్రేష్ఠతను వెలుపలికి తేవాలనే చిత్రించబడింది (5:27; TM).

చివరిగా, యుగాంతమందు మహిమగల సంఘంగా ఆయన దానిని తనయొద్దకు కొనిపోవ క్రీస్తు సంఘాన్ని ప్రేమిస్తున్నాడు. "మహిమగల" అనేదానికి గ్రీకులో, *endoxos*, అక్షరార్థంగా "మహిమగలిగిందిగా." లేఖనాల్లో "మహిమ" అనేది – ప్రకాశించునదియు దేవుని శీలము యొక్క కనబడు తేజస్సునైయుంటుంది. ఆయన ప్రేమ సంఘాన్ని ఒకనాడు ప్రకాశించేదిగా చేస్తుంది. దైవభక్తితో కూడిన సౌందర్యంతో మెరిసేదిగాను క్రీస్తు తన సంఘాన్ని ప్రేమిస్తాడు. అది దేనిని పోలియుంటుందో ఆ క్షణ దర్శనాన్ని అపొస్తలుడైన యోహాను మనకు యిస్తున్నాడు:

> అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు. మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింప బడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని (ప్రకటన 21:1, 2).

తన సంఘం పట్ల క్రీస్తుకున్న ప్రేమను గ్రహించుట మనకు మించినదైయుంటుంది. లోకంలోని సముద్ర తీరమందలి యిసుక రేణువులను లెక్కించుటకంటెను సంఘం కొరకు క్రీస్తుకున్న ప్రేమను లెక్కించడం కష్టతరమైయుంటుంది. ఆయన ప్రేమ గత నిత్యత్వంనుండి ప్రస్తుతానికిని, భవిష్యత్ నిత్యత్వానికిని వ్యాపించినదైయుంటుంది.

గ్రహింప శక్యంగాని ఈ ప్రేమను మనం ఏమి చేస్తున్నాం? భర్తలారా, అది మనలను మన మోకాళ్లమీదికి దించేలా పని చేయనిద్దాం. నీచమైన గర్వాన్ని మనలోనుండి పారద్రోలేలా అది చేయాలి. మరియు మన వివాహాలను దేవుడు ఎలా ఉండగోరుతున్నాడు అలా ఉండేలా దాన్ని చేయనిద్దాం. మన స్వార్థాన్ని అంతరింపజేసి, అది మనలను మన భార్యలకు సేవకులుగా ఉండేలా చేయనిద్దాం.

నా భార్యకు కావలసింది సేవకుడైన – నాయకుడని క్రీస్తు నాకు కనుపరచుతున్నాడు. తనను ప్రేమించేవాడు, నిరంతరం తీసికునేవాడుగా ఉండక యిచ్చేవాడుగా ఉండి, తనలోనుండి శ్రేష్ఠమైనదానిని వెలుపలికి తెచ్చేవాడుగాను, తన బిడ్డగా దేవుడు ఏలాటి దానిగా ఉండగోరాడో అలాటి దానిగా ఆమెను తీర్చి దిద్దేవాడైయుండాలి.

## మృదువైన శ్రద్ధను అనుభవించడం

మన భార్యల పట్ల మనకెట్టి ప్రేమ ఉండవలెనో తెలపడానికి గాను పౌలు రెండవ సాదృశ్యాన్ని యిచ్చాడు. అది మన సొంత అనుభవంలోనుండే వస్తుంది. "అటువలెనే పురుషులుకూడ తమ సొంతశరీరములనువలె తమ భార్యలను ప్రేమింప బద్ధులైయున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు" (5:28, 29ఎ). "తన శరీరమును ద్వేషించిన వాడెవడును లేడుగాని ప్రతివాడును దానిని పోషించి సంరక్షించుకొనును." నేను గ్రహించగలిగింది ఏదైనా ఉంటే, అది నన్ను నేను భద్రపరచు కొనడమే. నేను ఆకలిగొనినప్పుడు, నన్ను నేను పోషించుకొంటాను. నేను అలసిపోయి నప్పుడు, విశ్రాంతి తీసుకుంటాను. నేను గాయపరచబడినప్పుడు, బాధను తొలిగించు

కొనడానికి నా చేతనైనది చేస్తాను.

వివాహము అద్భుతమైనది ఎందుకంటె – మేమిద్దరం ఏక శరీరమైయున్నందున, నేను నా భార్యను ప్రేమిస్తుండగా, నాకు నేనే ప్రేమను కనుపరచుకొనువాడనై ఉంటాను. తనకు నేను చూపే శ్రద్ధ నాకు నేను చూపుకునే శ్రద్ధయై ఉంటుంది.

అప్పుడు, మనం మన భార్యలకు ఏమి చేయాలి? ఈ క్రింది జాబితా మనకు ప్రారంభాన్ని యిస్తుంది. భర్తలు ఈ క్రిందివాటిని జరిగించాలి:

నీ సమయాన్ని యిమ్ము … ఆమె నీ మొదటి ప్రాధాన్యతయై ఉంటుంది;
నీ సముఖాన్ని యిమ్ము … నీ భౌతికమైన ఉద్వేగపూరితమైన సముఖం;
సత్యాన్ని యిమ్ము … ఇంటిలో ఆత్మ సంబంధమైన నాయకత్వాన్ని తీసుకో, నీ భార్య
నీ కుటుంబము సత్యాన్ని నేర్చుకునేలా జాగ్రత్తపడుము;
నీ ప్రేమనిమ్ము … ఆమె అవసరతలను తీర్చు;
నీ ప్రార్థనలనిమ్ము … తన సున్నితమైన భద్రతకు తండ్రిని వేడుకో;
నీ క్షమాపణనిమ్ము … గృహానికి కుటుంబానికి;
నీ స్వాస్థ్యమునిమ్ము … నీకున్నవన్నీ తనతో పంచుకో.[2]

## మృదువైన శ్రద్ధను అభ్యసించు

దేవుని వాక్యము భార్యలను “లోబడియుండమంది” (5:22). దేవుని వాక్యము భర్తలను “ప్రేమించుడని” చెప్పింది (5:25). “నాకంటె నా భార్యను/భర్తను ఎక్కువగా లక్ష్యపెట్టు తున్నానా?” అని నిన్ను నీవే ప్రశ్నించుకో.

శ్రద్ధను కనుపరచే భర్త తన భార్యపై ఎన్నడు ఆశలు వదలుకోడు. తాను యివ్వగల దానికంటె ఎక్కువగా ఆమె వద్దనుండి అతడు ఎదురు చూడడు. అతడు తన సొంత మార్గాన్నే పోవాలని డిమాండ్ చేయడు.

1 కొరింథీ. 13:4-8వలె రూపుదిద్దబడేలా క్రైస్తవ వివాహపు మృదువైన శ్రద్ధ ఉండవలసియుంటుంది. అది ఓర్చుకునే, దయచూపించే, క్షమించే ప్రేమనుండి కలుగుతుంది. అది అసూయతోనో, గర్వంతోనో ఉండదు. కాని తన భార్యకు మేలైనదేదో ఆ మార్గంలో తన భర్త ఆమెను నడిపిస్తాడు. ఆలాటి ప్రేమ ఎన్నటికిని మృతిచెందదు.

తన్ను తాను క్రీస్తుకు తన వివాహానికి నిజంగా అప్పగించుకున్న భర్త ఆత్మ సంబంధంగా తన భార్య ఎదుగునట్టు చూస్తాడు, దానియందు ఆనందిస్తాడు. తన్ను దేవుడు ఏమి కావాలని కోరుకున్నాడో ఆమె ఆలాగు తీర్చిదిద్దబడడానికి అతడు సహాయం చేస్తాడు. ఆమె జీవితం పట్ల దేవుని సంకల్పమేమైయుందో దానియందు అతడు నమ్మికయుంచుతాడు.

## ముగింపు

భర్తలారా, పరిపూర్ణులై ఉండాలని దేవుడు మిమ్మును ఎదురు చూడడం లేదు, గాని నీ వద్దనుండి మీ భార్యలకు అవసరమయ్యే ప్రేమ, మృదువైన శ్రద్ధను మీరు వారికి యివ్వవలసిందిగా ఆయన మీనుండి ఎదురు చూస్తున్నాడు.

ప్రభువైన యేసువైపు చూడండి. ఆయన మీకు సహాయము చేయ సిద్ధంగా ఉన్నాడు. దేవుడు కోరిన భర్తగా నీవు ఉండడానికి కొంచెం సమయం తీసికొని ఎందుకు నిన్ను నీవు సమర్పించుకోకూడదు? నిన్ను బలపరచి, సహాయం చేయునట్లు దేవుడు తన వాగ్దానాలను నిలబెట్టుకుంటాడు.

"భర్తలారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి, ..."

---

సూచనలు

[1]F. LaGard Smith, *What Most Women Want: What Few Women Find* (Eugene, Oreg.: Harvest House Publishers, 1992), 7-8. [2]Max Anders, *The Good Life: Living With Meaning in a "Never-Enough" World* (Dallas: Word Publishing, 1993), 191.

---

## వివాహం

"పురుషుడు, తన భార్యయు క్రీస్తునకు సన్నిహితంగా వచ్చేకొలది, ఒకరికొకరు సన్నిహితంగా ఉండడం ఎంత ప్రాముఖ్యమో దాన్ని అంత తేటగా వారు చూస్తారు."

Richard D. Dobbins

వారి వివాహపు ఏభైయవ వార్షికోత్సవం సందర్భంగా, "మంచి వివాహానికి సూత్రమేమి?" అని హెన్రీ పోర్డును అడిగినప్పుడు, "విజయవంతమైన కారుకు ఉన్న సూత్రమే; నమూనాకు అతుకుకొని ఉండడం" అని అతడు బదులిచ్చాడు.

" 'దేవా, నిన్ను ప్రేమించే భార్యను నాకిమ్ము, ఎందుకంటే, ఆమె నన్ను ప్రేమిస్తుందని నేను అప్పుడు ఎరిగియుంటాను' అని ఒక యువకుడు ప్రార్థించాడు."